
కొడకండ్ల : సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు


జనగామ రూరల్ : సంబురాలు జరుపుకుంటున్న ఎంపీపీ కళింగరాజు, ప్రజాప్రతినిధులు


బచ్చన్నపేట : సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు


లింగాలఘనపురం : నెల్లుట్లలో స్వీట్లు తినిపించుకుంటున్న టీఆర్వీఎస్ నాయకులు

# బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

- మేనిఫెస్టో విడుదలపై హర్షం
- సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం
- పటాకులు కాల్చి స్వీట్ల పంపిణీ

జనగామ చౌరస్తా, అక్టోబర్ 15 : జన నేత సీఎం కేసీఆర్ సోమవారం బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటించడంతో పాటు ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బీ-ఫామ్ అందించడంతో జనగామలో ఆ పార్టీ శ్రేణులు ఘనంగా సంబురాలు జరుపుకున్నారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అధినేత కేసీఆర్ చిత్రపటానికి పాలు, పూలతో అభిషేకం చేశారు. భారీగా పటాకులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. మూడోసారి సీఎం సారే కావాలి, కారే గెలవాలని కార్యకర్తలు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జమునా లింగయ్య, ఏఎంసీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు తాళ్ల సురేశ్‌రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేసే ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు పగిడిపాటి సుధా సుగుణాకర్‌రాజు, ముస్త్యాల దయాకర్, కర్రె శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పసుల ఏబెల్, బండ యాదగిరిరెడ్డి, ఊడ్గుల నర్సింహులు, బిజ్జాల నవీన్, మాజీ కౌన్సిలర్ కన్నారపు ఉపేందర్, జనగామ వీరేందర్‌రెడ్డి, వెన్నం సత్యనిరంజన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, మంగ రామకృష్ణ, అన్వర్, తిప్పారపు విజయ్, నర్ర నవీన్, నీల యాదగిరి, జూకంటి శ్రీశైలం, మామిడాల రాజు, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ సేవెల్లి సంపత్, చిట్ల ఉపేందర్‌రెడ్డి, వంచ మనోహర్‌రెడ్డి, కేవీఎల్ సంపత్, మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్ మేనిఫెస్టో.. సకల జన సంక్షేమం..

కొడకండ్ల : బీఆర్ఎస్ మేనిఫెస్టోతో సకల జనుల సంక్షేమమని పార్టీ మండల అధ్యక్షుడు సింధె రామోజీ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు డీసీసీబీ వైస్ చైర్మన్ కే వెంకటేశ్వర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ ధరావత్ జ్యోతి, టీఎస్ఈజీపీ సభ్యుడు అందె యాకయ్య క్షీరాభిషేకం చేశారు.కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్‌చార్జి భానుకిరణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పీ మధుసూదన్, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ మేటి సోమరాములు, మహిళా అధ్యక్షురాలు విజయమ్మ, కే భిక్షపతి, పార్టీ ఉపాధ్యక్షుడు అసిఫ్, చెంచు రాజిరెడ్డి, బాకీ ప్రేమ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్, దేవస్థాన డైరెక్టర్ కోటగిరి కుమార్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్యా మంగ్యా, బీసీ సెల్ అధ్యక్షుడు తండ రమేశ్, వీ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ బోయిని రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా ఉపయోగకరమైన మేనిఫెస్టో

నర్మెట : సీఎం కేసీఆర్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజా ఉపయోగకరమైనదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు చింతకింది సురేశ్ అన్నారు. మండల కేంద్రంలో ప్రధాన చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఏ రాష్ట్రంలో లేని ప్రజా సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అమలు చేస్తుందన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో నేడు(సోమవారం) జరుగబోయే ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు నీరేటి సుధాకర్, ముప్పిడి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

### బచ్చన్నపేటలో...

బచ్చన్నపేట : సీఎం కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేయడంపై బీఆర్ఎస్ నేతలు ఆదివారం సంబురాలు జరుపుకున్నారు. సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ప్రజలకు ఉపయోగపడే పథకాలను మేనిఫెస్టోలో రూపొందించడం ఆనందంగా ఉందని నేతలు అభిప్రాయం వ్యక్తం చేశారు. మండల అధ్యక్షుడు చెంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన సంబురాల్లో ఆర్బీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, ఎంపీపీ నాగజ్యోతీ కృష్ణంరాజు, సర్పంచ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, దూడల కనుకయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల బాలరాజులు మాట్లాడుతూ కేసీఆర్ సార్ ప్రజలకు ఉపయోగపడే పథకాలు ప్రకటించారన్నారు. మహిళలకు రూ. 400కే గ్యాస్ సిలిండర్, సౌభాగ్యలక్ష్మి ద్వారా నెలకు ప్రతి మహిళకు రూ, 3 వేలు అందిస్తామని చెప్పడం గొప్ప విషయమన్నారు. అదే విధంగా పెన్షన్ల పెంపు, రైతుబంధు పెంపు వంటి ఎన్నో పథకాలను అమలు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు. రేషన్‌షాపుల ద్వార సన్నబియ్యం ఇస్తామనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, మధుప్రసాద్, నరెడ్ల బాల్‌రెడ్డి, వెంకట్ గౌడ్, సునీతా రాజూ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకట్‌రెడ్డి, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, జావెద్, నరేందర్, ప్రతాపరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కవ్వం కరుణాకర్‌రెడ్డి, రమేశ్, ఎం వెంకటేశ్వర్‌రెడ్డి, కరుణాకర్, జిల్లా రాజయ్య, దస్తగిరి, కాంసాని మహేందర్‌రెడ్డి, సిద్ధారెడ్డి, ఫిరోజ్, షబ్బీర్, గుర్రపు బాలరాజు, అజీం, బాలచందర్, హరికృష్ణ, గోవర్ధన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగరాజు, ఐలయ్య, ఉపేందర్, కరుణాకర్‌రెడ్డి, సందీప్, రాజు తదితరులు పాల్గొన్నారు.

### దివ్యాంగులు సంబురాలు..

లింగాలఘనపురం : సీఎం కేసీఆర్ మేనిఫెస్టోలో దివ్యాంగులకు పింఛన్ పెంపు ప్రకటనతో నెల్లుట్లలో ఆదివారం టీఆర్వీఎస్ (తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి) నాయకులు సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పటాకులు కాల్చి, స్వీట్లు పంచి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దివ్యాంగులను ఇప్పటి వరకూ ఏ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కార్యక్రమంలో టీఆర్వీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ దామెర రమేశ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధీకొండ నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### పాలకుర్తిలో..

పాలకుర్తి రూరల్ : మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ నల్లానాగిరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ బీఆర్ఎస్ మేనిఫెస్టో ప్రకటనతో బీఆర్ఎస్ విజయానికి నాంది పడిందన్నారు. మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ యాకాంతారావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు రాంబాబు, రాఘవరావు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, జర్పుల బాలూ నాయక్, పీ వెంకటేశ్, ఎడవెల్లి పురుషోత్తం, పీ కళింగరావు, ఎం కర్ణాకర్, పోశాల వెంకన్న, మూల వెంకటేశ్వర్లు, చిదిరాల స్వరూప, అంబటి స్వరూప, మహేందర్‌రెడ్డి, చిలువేరు పెంటయ్య, గాదెపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బడుగు బలహీన వర్గాలకు బీఆర్ఎస్ ప్రాధాన్యం

జనగామ రూరల్ : బడుగు బలహీన వర్గాలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని ఎంపీపీ మేకల కళింగరాజు అన్నారు. మేనిఫెస్టో విడుదల, పల్లాకు బీఫామ్ అందజేతపై ఆదివారం మండలంలోని శామీర్‌పేట కాళోజీ చౌరస్తాలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, సర్పంచ్‌లు సానబోయిన శ్రీనివాస్, బీ జయరాం, ముక్క రాజయ్య, మాజీ సర్పంచ్ సలేంద్ర కొమురయ్య, మాజీ ఎంపీటీసీ కాల్‌రాం, నాయకులు బాలస్వామి, రామరాజు, ఎల్లయ్య, శ్రీనివాస్, గంగారాం, శ్రీనివాస్‌రెడ్డి, ఐలయ్య, రాజు, యాకన్న, లకుమ్ పాల్గొన్నారు.

### అన్ని వర్గాల సంక్షేమం కోసం మేనిఫెస్టో

కొడకండ్ల : అన్ని వర్గాల సంక్షేమం కోసం అందుకు అనుగుణంగానే బీఆర్ఎస్ మేనిఫెస్టో విడుదల చేసిందని పార్టీ మండల అధ్యక్షుడు సింధె రామోజీ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సీఎం కేసీఆర్, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చిత్రపటాలకు డీసీసీబీ వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఏఎమ్‌సీ చైర్మెన్ పేరం రాము, ఎంపీ ధరావత్ జ్యోతి, టీఎస్ఈజీపీ సభ్యుడు అందె యాకయ్య క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎన్నికల మండల ఇన్‌చార్జి భానూ కిరణ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పీ మధుసూదన్, ఆర్బీఎస్ మండల అధ్యక్షుడు దీకొండ వెంకటేశ్వర్‌రావు, ఏఎంసీ డైరెక్టర్ కే అమరేందర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ సోమరాములు, మహిళ అధ్యక్షురాలు విజయమ్మ, కే భిక్షపతి, పార్టీ ఉపాధ్యక్షుడు, అసిఫ్, చెంచు రాజిరెడ్డి, బాకీ ప్రేమ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు మసురం వెంకటనారాయణ పాల్గొన్నారు.


నర్మెట : పటాకులు కాల్చి సంబురాలు జరుపుకుంటున్న బీఆర్ఎస్ శ్రేణులు


పాలకుర్తి : రాజీవ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

## 'రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగోన్నతి'

దేవరుప్పుల, అక్టోబర్ 15: 'నేను ప్రభుత్వ ఉద్యోగిని అవుతానని కలలో కూడా అనుకోలేదు. 2012లో వీఆర్ఏగా రెవెన్యూ శాఖలో జాయిన్ అయ్యాను. నాకు నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించి జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి కల్పించి ఉద్యోగ భద్రత కల్పించింది. కేసీఆర్ చేసిన మేలు మరువలేనిది'. పెదమడూరులో వీఆర్ఏ నుంచి జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న యాదగిరిని ఆదివారం అతడి 2000 విద్యా సంవత్సరం పదో తరగతి విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు బోరెం నరేందర్ రెడ్డి, గొడిశాల కిరన్, బూడిద ప్రభాకర్, పాండురాజుల మధు, బొప్పరి కుమార్, రుద్రోజు నర్సింహాచారి, బానోత్ రమేశ్, కారుపోతుల రాములు, రుద్రోజు పురుషోత్తం, మామిండ్ల ప్రశాంత్ తదితరులు ఉన్నారు.

## బాధితులకు పరామర్శ

పాలకుర్తి రూరల్, అక్టోబర్ 15 : మండలంలోని గూడూరు, మల్లంపల్లి, పాలకుర్తి, పెద్ద తండా కే, కొండాపురం గ్రామాల్లో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్టు చైర్ పర్సన్ ఉషా దయాకర్‌రావు ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆమె వెంట సర్పంచ్ యాకాంతారావు, పులి ఐలోని, చెరిపెల్లి విజయ్‌కుమార్, పోశాల వెంకన్న, లావుడ్యాదేవా, లకావత్ సురేశ్, కే కర్ణాకర్‌రెడ్డి, పులి ఏలేంద్ర, కమ్మగాని వెంకన్న, సంపత్ శ్రీపాల్, గుగ్గిళ్ల రామస్వామి, యాకయ్య, గడ్డం యాకయ్య, గుగులోత్ వాలు ఉన్నారు.

## కొలువుదీరిన దుర్గామాత

పాలకుర్తి, అక్టోబర్15 : పాలకుర్తి క్షేత్రంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఆదివారం ఘనంగా ప్రాంరభించారు. మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల్లో సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ఏర్పాటు చేశారు. అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో జీపీ, గౌడకాలనీ, శాంతినగర్‌లో మండపాలు ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాలతో అలంకరించారు. త్రిపుర సుందరీ దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చింది. మంటపారాధన, కలశస్థాపన ఆలంకరణ చేశారు.

### 23 వరకు శరన్నవరాత్రోత్సవాలు

ఈ నెల23 వరకు శరన్నవరాత్రోత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.16న గాయత్రి,17న లలితా త్రిపుర సుందరి,18న మహాలక్ష్మి, 19నఅన్నపూర్ణ, 20న సరస్వతీ, 21న చండీకా, 22న దుర్గా, 23న మహిషాసుర మర్దిని, రాజరాజేశ్వరీ దేవి ఆలంకరణలో అమ్మవారం భక్తులకు దర్శనమిస్తారు. భక్తులకు పెద్ద సంఖ్యలో తరలి రావాలని నిర్వాహకులు కోరారు.


బాల త్రిపుర సుందరీదేవిగా అమ్మగారు